తారాబలం - చంద్రబలం

1956 మే 27 వ తేదీ ఆదివారంనుంచి జూన్ 2 వ తేదీ శనివారంవరకు

గ్రహస్థితి : వృషభంలో సూర్య బుధ శేషువులు; మిథునంలో శుక్రుడు; సింహంలో గురువు; వృశ్చికంలో శని, రాహువులు; కుంభంలో కుజుడు; చంద్రుడు ధను ర్మకర కుంభ మీనాలలో.

* * * *

బంగారు ధర 27, 28 తేదీలలో కన్నా 29 వ తేదీ తరువాత పెరుగుతుంది.

వేరుశనగ నవ్వు. నూనె ధరలు జూన్ 1 వ తేదీనుంచి పెరిగే సూచనలు ఉన్నవి.

మేషం : [అశ్విని, భరణి, కృత్తిక 1 వ పా.]

ఈ వారం మీకు తృప్తినీ, మనశ్శాంతినీ యిస్తుంది. మీరు పైన వేసుకొన్న పెద్ద ప్రయత్నాలు కార్యరూపం పొంద గలవు అనే ధైర్యం వస్తుంది. ఈ సంబంధంలో మీ ప్రయత్నాలు కొంత మేరకు మీకు, పరోపకారానికి సంసిద్ధంగా వుంటారు. అధికారుల ద్వారా పూర్తి కావలసిన వ్యవహారాలు మీ మాట ప్రకారం పరిష్కారం అయ్యేటట్లు కనబడుతవి. స్థిరాస్తి నివి అమ్మటం, కొనటం మొదలైన పనులు పూర్తి అవుతవి అనే తెలుస్తవి. అయితే, వారంలో మొదటి రెండు, మూడు రోజులు గడచిన తర్వాత, ప్రతి ప్రయత్నమూ ఆలస్యంలో పడుతుంది. డబ్బునుగురించి స్వజనంతో తగాదాలు వస్తవి. ఈ వారంనుంచి మీకు మీ ఆరోగ్యం గురించి జాగ్రత్తగా వుండటం అవసరం. వృత్తిలో అభివృద్ధి కనబడుతుంది. విద్యార్థులకు క్రమక్రంగా వుంటుంది 31, 1, 2 తేదీలలో శుభవార్తలు; డబ్బు యిబ్బందులు.

వృషభం : [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి, మృగశిర 1, 2 పా.]

గత వారంకన్నా, యీ వారం ప్రోత్సాహకరంగా వుంటుంది. మీ స్వశక్తిమీద మీకు ధైర్యం, విశ్వాసం పెరుగుతవి. వ్యవసాయం రాబడి; డబ్బు — యీ రెండు విషయాలలో, మీకు సహాయం చేయవలసినవారు— చేయకలిగినవారు మిమ్మల్ని ఎరీక్షించటానికో అన్నట్లు అవసర సమయంలో ముందుకువచ్చి సహాయపడతారు మీ సొంత మనుష్యులే. మీ కష్ట సుఖాలలో తోడ్పాటు కలిగించుకోకుండా ఉదాసీనభావంతో చూస్తూ ఊరుకొంటారు. కోర్టు కచేరీలలో జరిగిన అనుకూల నిర్ణయాలు మంచి పరిణామం మీ చేతికి అందదు. వృత్తి, ఉద్యోగాలలో కొద్ది రోజులలో ధన లాభం పెరుగుతూ మీ స్థితిలోనూ, స్థానంలోనూ మార్పువచ్చే లక్షణాలు కనబడుతవి. శుభ కార్య సంబంధంలో ఆటంకాలు తగ్గటాలు అగుతారు. మీ ఆరోగ్యం సరిగా వుండదు. విద్యార్థులకు అనుకూల కాలం. 28, 29, 30 తేదీలలో [ప్రయాణాలు; ధనహాని; పుణ్యకార్యాలు.

మిథునం : [మృగశిర 3, 4 పా. ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.]

మీరు, నిరాశతో నిరుత్సాహంతో వదలివేసి ఊరుకొన్న లాభకరమైన పెద్ద ప్రయత్నాల సందర్భంలో మీ ఆసక్తి తగ్గుతుంది. మీ ఆలోచనలను సలహాలను సంతరం చేస్తారు. ఈ సంబంధంలో మీరు పెద్ద హోదాలో ఉండేవారితో కొందరితో విరోధాలు తెచ్చుకోనవలసి వస్తుంది. అయినా, యీ విరోధులవల్ల మీకు ఏవిధమైన యిబ్బందీ గాని, నష్టంగానీరాదు. మీ న్యాయమే మిమ్ములను కాపాడుతుంది. స్థిరాస్తి విషయంలో జరుగుతూ వున్న కోర్టు వ్యవహారాలలో యీ వారం ఒక నిర్ణయం కేలదు. డబ్బు విషయం మాత్రం యెక్కువ; అయినా, విరుత్సాహం పడవద్దు; విజయం లాభం సాధించ గలుగుతారు. ఉద్యోగ వ్యాపారాలలో డబ్బురాబడి పెరుగుతుంది. శుభవార్తలు తెలుస్తవి. శుభ కార్యాలు నెరవేరుస్తారు విద్యార్థులకు బాగా మంచికాలం. 27, 28 తేదీలలో భూషణ వాహన లాభం; పుణ్యకార్యాలు; సంతు గౌరవం.

కర్కాటకం : [పునర్వసు 4 వ పాదం, పుష్యమి, ఆశ్లేష]

ఇంతకు ముందు జరిగిపోయిన నాలుగు వారాలకన్నా, యీ వారం అనుకూలంగా వుంటుంది. కుటుంబ విషయాలలో, ఉన్న, చిక్కులు తొలగిపోతవి; ప్రశాంత పరిస్థితి ఏర్పడుతుంది ఈ సంబంధంలో మీరు, కొంత ధనలాభాన్ని, సుఖాన్ని పొందలు కొనవలసి రావచ్చు. పిల్లల శుభ, సంతోష కార్యాలు నేరవేర్చ గలుగుతారు. స్థిరాస్తి పెంపుదల ఆలోచనలు యీ వారమే కార్యరూపం పొందగల సూచనలు లేవు. ఒకరి మెప్పుకోసం, అడంబర ప్రతిష్ఠ కోసం శక్తికి మించిన ఖర్చులను పైన వేసుకోవద్దు, అధికార హోదాలో వుండే వారు మీకు సహాయం చేస్తారుగాని ఆలస్యం అవుతుంది. వృత్తిలో మీకు ధైర్యంతో వుండి దాక్షిణ్యం చూపితే కొద్ది రోజుల తరువాత మంచి మార్పు వస్తుంది. విద్యార్థులకు అనుకూలకాలం. 1, 3 తేదీలలో ఆనారోగ్యం; ప్రయాణ విఘ్నం.

సింహం: [మఘ, పుబ్బ, ఉత్తర 1 వ పా.]

ఈ వారం మీకు చాలా ఉత్తమయోగకాలం. అయితే, ప్రతిమనుషులలోను ఎన్నో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ, నిరాశచెందుతూ, బాగా బేజారు అయిన తరువాత తిరిగి అవకాశాలను చూస్తూ, ప్రారంభించిన పనులను ఏదో ఒక విధంగా సాధించుకొంటూ ముందుకు సాగిపోవటం జరుగుతుంది. ఈ వారం మొదటి సగంలో మీకు అవసర సమయాలలో సాయం చేయగల సమర్థులను స్నేహితులనుగా చేసుకొంటారు. కోర్టు, కచేరీలలోని వ్యవహార విషయాలలో కొంత ఆలస్యంమీద అధికారులవల్ల సహాయం జరిగి మీ మనస్సులోని ఆందోళనలు తొలగుతవి. వృత్తి, వ్యాపారాలలో ఈ వారం లాభకరమైన మార్పులు వస్తవి. ఈ వారం మీ మనస్సుకు, మీ బుద్ధి దాక్షిణ్యానికి పని కలిగించి మిమ్ములను వినోదింపచేసే సందర్భాలు కొన్ని ఏర్పడుతవి. విద్యార్థులకు జయప్రదంగా ఉంటుంది. 29, 30, 31 తేదీలలో క్షేమాలు; ధనహాని; ఆనారోగ్యం.

కన్య : [ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.]

గత వారంకన్నా ఈ వారం అనుకూలంగా ఉంటుంది. వృత్తి, ఉద్యోగాలలో ఆదాయంలో కొద్దిగా పెరుగుదల వస్తుంది. అంతేగాకుండా, వృత్తి విషయంలో మనస్సుకు ధైర్యాన్ని యిచ్చే స్థితి మీకు ఏర్పడుతుంది. పిల్లల ఆరోగ్య, క్షేమాలను గురించి గత వారంలో ఉన్న ఆశాంతి ఈ వారం వుండదు. ఈ వారం ప్రారంభంలో విశేషమయిన పుణ్యక్షేత్ర ప్రయాణాలు చేస్తారు. ఈ సందర్భంలో మనస్సుకు బరువు అనిపించే మనుష్యులు ఒకరిద్దరు మీతో చేరుతారు. స్థిరాస్తి విషయంలో స్వంత మనుష్యులతో తగాదాలు వస్తవి. సమయంలో ధర్మ, పుణ్యకార్యాలను నిర్వహిస్తారు. శుభకార్యాల విషయంలో మీరు చికాకుపడవలసిన అవసరం లేదు. విద్యార్థులకు ఈ వారం అనుకూలంగా ఉంటుంది 31, 1 తేదీలలో స్థిరాస్తి లేదా దేనాలు ఒక నిర్ణయానికి వస్తవి. వంచకుల చేతిలో ధనహాని.

తుల : [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా]

నాలుగైదు వారాలనుంచి నెరవేరకుండా ఉన్న పనులు—ముఖ్యంగా శుభ కార్యాలు, స్థిరాస్తి, వ్యవహారాలు ఈ వారం ఒక రూపానికి వస్తవి. ఈ సంబంధంలో అవసరమైన ధనం మొదలయిన సాధన సంపత్తి సమృద్ధిగా లభిస్తుంది. ఇంటికి బంధుమిత్రుల రాకపోకల కాకిడి ఎక్కువ అవుతుంది. స్థిరాస్తిని పెంపు చేయ గలుగుతారు. నౌకరులు మొదలయిన పరివారం కూడా పెరుగుతుంది. ఈ వారం విలువగల బహుమానాలు, వస్తువులు కొంటారు మీకు ఒకటి రెండు దూరపు ప్రయాణాలు చేయటంవల్ల, వ్యవహారాలను సాధించుకొనటమే కాకుండా, ధన లాభాన్ని కూడా పొందుతారు ఉద్యోగ వ్యాపారాలలో భాగస్తులవంటి వారు చేరటంవల్ల చాలా వరకు అనుకూలంగా ఉంటుంది. వారం మొదటిసగంలో మీరు మీ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకొనవలసి ఉంటుంది. విద్యార్థులకు వారి ప్రయత్నాలలో జయప్రదంగా ఉంటుంది 1 2 తేదీలలో విందు భోజనాలు; శుభవులు వంటి ఉపద్రవాలు.

వృశ్చికం : [విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.]

ఈ వారం కుటుంబ విషయాలలో అశాంతికరంగా ఉంటుంది. డబ్బు, స్థిరాస్తి మొదలయిన సందర్భాలలో ఆప్త బంధువులంటే వారితో ఎహస్యం విరోధాలకి దారితీసే పరిస్థితి ఏర్పడుతవి. ఈ వారం మీ లోపల చేతిలో కొన్ని యిబ్బందులు, నష్టాలు రాగల సూచనలు తెలుస్తవి. మీరు పైన పెట్టుకొన్న ఆప్త శుభకార్యాలు సులభంగా నెరవేరవు; ఈ విషయమై, ఈ వారం పోరుసుసూనా, స్థిమితంలేకుండా ప్రయాణాలు చేయటం జరుగుతుంది. స్పెక్యులేషన్ వ్యాపారంవలె ఉండే పనులలో ప్రవేశించకుండా ఉండటం మంచిది. ఉద్యోగ, వ్యాపారాలలో గౌరవం, ఆదాయం పెరుగుతవి. స్వతంత్రవృత్తిని ఏర్పరచుకొనటానికి యిది బాగా అనుకూలమైన కాలం. విద్యార్థులకు అభివృద్ధి మార్గం ఏర్పడుతుంది. 29 30 తేదీలలో డబ్బు చిక్కులు; వివాద, వ్యవహారాలు.

ధనుస్సు : [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

కొద్ది రోజుల క్రిందటి వరకు ఉంటున్న, రాబడి లేకపోవటం అనే చిక్కు యిప్పుడు తొలగిపోతుంది రాబడి పెరుగుతుంది. ఇతరుల అధీనంలో చిక్కుపడి ఉన్న డబ్బు, ఆస్తి మొదలయినవి తిరిగి మీ చేతిలోకి వస్తవి. స్థిరాస్తిని, వస్తువాహనాలను పెంపుచేసే ఆలోచనలు మీ మనస్సులో యెక్కువ అవుతవి. ఈ నిమిత్తంగా అవసరమైన యంత్రాలు మొదలయిన వాటికరాలకోసం డబ్బు ఖర్చు చేస్తారు. కుటుంబంలోని వివాహాది శుభకార్యాలకు సంబంధించిన ఆలోచనలు, యీ వారం ఒక రూపానికి రావు మొండి చిక్కులు కొన్ని యేర్పడుతవి. మీ ఉద్యోగ, వ్యాపారాలలో ఆదాయం, హోదా మొదలైనవి పెరగటానికి కొన్ని అవకాశాలు కంటే ఎదుట కనబడుతవి. అయితే, మీతో సమానమైనవారు కొందరు మీ మార్గానికి మంచిమాటలతో అడ్డు తగలటంవల్ల, ఇబ్బందు మీకు ఏమీ ఉపయోగం కలగదు విద్యార్థులకు వారి క్రమ ఉపయోగపడదు. 29, 30, 31 తేదీలలో స్థిరాస్తి అనుకూలత అధికారుల సహాయం, విజయం.

మకరం : [ఉత్తరాషాఢ 2, 3, 4 పా. శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.]

యోగకాలం కాకపోయినా కాని, స్థిమితకు శాంతి తక్కువ. డబ్బు చేతిలోకి వచ్చీ రాక ముందే, పెద్ద పెద్ద ఖర్చులు నిద్రం అవుతవి. పిల్లల మూలకంగా యీ వారం శ్రమ, ధనవ్యయము వచ్చి పడుతవి. ముందు ఆలోచించకుండా, పెద్ద ఖర్చులతో ప్రయాణాలు చేయవలసివస్తుంది. వారం చివర రోజులలో జ్వరం వచ్చి ఆరోగ్య ఉపద్రవాలు చేస్తవి, పదిమందిలో మీ పేరును కొంకం రాకుండా ఉండటం కోసం, ఖర్చుతో చేసిన వాగ్దానాలను, ప్రమాదకరమైన చెలామణీ చేయవలసి వస్తుంది స్థిరాస్తి మూలకంకా యీ వారం డబ్బు చేతికి వస్తుంది. వారం ఆఖరులో పుణ్యకార్యాల నిమిత్తంగా ఒక సొమ్ము ఖర్చు చేస్తారు. కోర్టు వ్యవహారాలు మీకు అనుకూలం అయ్యేదాకా కనబడినా తొందరగా పరిష్కారం కావటానికి వ్యక్తి, ఉద్యోగాలలో మీ వ్యతిరేకులు ప్రయత్నిస్తారు. 27 28 తేదీలలో శుభ పుణ్యకార్యాలు; సంతోష ప్రయాణాలు.

కుంభం : [ధనిష్ఠ 3, 4, వా. శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

ఈ వారం హఠాత్, మీ మనస్సుకు తగినంత సంతోషాన్ని యిస్తుంది. మీ ఆలోచనలు చిక్కులు లేకుండా కార్యరూపం పొందుతవి. మీకు ధనాదాయంలో లోటు ఉండదు అంతకుమించి సాటి సంఘంలో గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతవి. మీ యింటిలో యీవారం శుభ సంతోష వాతావరణం తాండవ మాడుతుంది. ఎంతోకాలం నుంచి మీరాముళ్ళతో దేకుతూవున్న కొన్ని వ్యవహారాలు. మీ బుద్ధిబలంతో యీ వారం ఒక పరిష్కారానికి వస్తవి. మీ జీవితంలో ముందుముందు అక్కరకు రాగల కొత్త స్నేహితులతో మీ పరిచయం యేర్పడుతుంది ఉద్యోగ, వ్యాపారాలలో లోగడనున్న యింకా కొంత అభివృద్ధికి అవకాశాలు కనబడుతున్నవి ఖండ్లు, యిళ్ళు మొదలయిన విలువగల ఆస్తి పెరుగుతుంది. ఖర్చుల విషయంలో జాగ్రత్త అవసరం. 29 30 తేదీలలో డబ్బు యిబ్బంది; కోపం; సౌఖ్యం అమరకపోవటం

మీనం : [పూర్వాభాద్ర 4 వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి]

గత వారంకన్నా, యీ వారం అనుకూలంగా ఉంటుంది. [ప్రతివిషయంలోను మీ నిమిత్తం నమస్తభాగ్యతలు పైన వేసుకొని శ్రమపడి, ప్రధాన పరిణామాన్ని మీకు అందకపోవుకుంటారు. మీ స్వతంత్ర ఉద్యోగాలలో కొద్ది రోజులలో రాబోయే మంచిమార్పులకు సంబంధించిన ముందు సూచనలు, యీ వారం మధ్యకాలంలో మీకు తెలుస్తవి. యీ చెప్పిన రాబోయే అభివృద్ధికి సంబంధించిన ప్రయత్నాలలో మీస్నేహితులు యెక్కువగా తోడ్పాటు కలిగించుకొంటారు- స్థిరాస్తిని కొనటం, అమ్మటం మొదలయిన ఆలోచనలు యిప్పుడు ఒక రూపంపొందవు. అనుకూల ప్రయత్నాలు యిప్పుడు పెట్టుకోవద్దు విద్యార్థులకు అనుకూల కాలంకాదు. 27, 28 తేదీలలో డబ్బురాబడి బంధు సమావేశం; దూరంనుంచి శుభవార్త.

—శ్రీ పాతూరి సుబ్బరాయశాస్త్రి

147/11 ఎ, బాలాజీనగర్, రాయపేట, మద్రాసు-14.

రూపవాణి

విశిష్టమైన ఫ్రెంచి చిత్రం

ఒక కొట్టు ప్రేలుడు ప్రధానార్థం, పదిలారీ వర్తకులు— ప్రాణంలేని ఈ పదార్థాలతో అద్భుతమైన భయోత్కంఠతను ప్రేక్షకులలో ప్రేరేపించాడు "ది వేజెస్ ఆఫ్ ఫియర్" (ప్రమాదభరిత వేతనాలు) అనే ఫ్రెంచి చిత్రం డైరెక్టర్ శ్రీ హెచ్. జి క్లౌజాట్.

జెమిని పిక్చర్స్‌వారు మద్రాసులో ఈ చిత్రాన్ని విడుదల చేసిన సందర్భాన పత్రికా ప్రతినిధులకు మిడ్‌లెండ్ థియేటర్‌లో ఇటీవల చూపించారు. సహజ న్యాయాలకు (రియలిస్టిక్) చిత్ర నిర్మాణంలో ఇటాలియనులు అద్వితీయులనీ, భయోత్కంఠ ప్రేరేపక చిత్రనిర్మాణంలో హిచ్ కాక్, ఎరియా జిన్ వంటి ప్రస్తుత హాలీవుడ్ దర్శకులదీ ప్రప్రథమ స్థానమనీ దశాబ్దాలుగా కల దుర్గ్రీమను ప్రోంచి చిత్రం "ది వేజెస్ ఆఫ్ ఫియర్" తీరికలో పటాపంచలు చేసివేసింది. ఈ చిత్రం చూస్తూన్నంత సేపూ ప్రేక్షకులు సినిమా థియేటర్‌లో వున్నట్లు కాక సింహాల బోనులో, వాటి పంజాల మిగ కొగిటి మధ్య కుమ్మక్కు పోయినట్లు భావిస్తారు. చిత్రపు ఇతి వృత్తం, పాత్రల దుస్థితి, వాటి లక్ష్యమార్గంలోని భయంకర అహాలాలు—వీటన్నింటికీ మించి స్థితప్రజ్ఞుడైన దర్శకుని భావనా పటిమ "ది వేజెస్ ఆఫ్ ఫియర్"ను విశిష్టకళాఖండంగా అవతరింప జేసినవి.

దరిద్రులపై ధనప్రభావాన్ని ఈ చిత్రం చిత్రీకరిస్తుంది. జీవికకు లేక కాలాన్ని చంపుకొంటున్న మనుషులు నాలుగు డబ్బులకోసం ఎంత సాహసానికైనా దిగుతారు; పులిపోటీలో తలదూర్చడానికి పోటాపోటీగా పరుగెడుతారు. నాలుగుడబ్బులు చేతిలో పడగానే వారి ఆనందం పంపకపు త్రాళ్ళు తెంచుతుంది. అంతకాలమూ హృదయంలో అణిగి మణిగివున్న ఆశలు జలయంత్రపు నటిలా పైకి చిమ్ముతవి. అవధులు ఎరుగని ఆనందంలో మైమరచి తిరిగి ముప్పులపాలౌతారు. సౌఖ్యం పొందరు, దరిద్రుల ప్రతుకు డబ్బులేనప్పుడూ కడిన నరకమే. డబ్బు సంపాదించినప్పుడూ అంతే అన్న విరాళ వాదంతో "ది వేజెస్ ఆఫ్ ఫియర్" సాగిపోతుంది. దరిద్రులు అన్నంతకాలం వారిని దురదృష్టమే వరచే పనుకుంటూ వుంటారు పేరుమోసిన దరిద్రుల సత్రాల అంతఃపురంలో పనిచేసే నాటకాలు మిత్రులను శత్రువులుగా మారిపోవేస్తుంది. అయినప్పటికీ ఈ సమస్యలకూ తాత్కాలికమైనదే నన్న ఒక సత్యాన్ని జూపాలన్నే ప్రయత్నం. చోక్ క్లైమాక్స్ కన్నా

మధ్య అమెరికాలో నూనె లభించే ఒక పట్టణం అది. గుంటూపువంటి ఎండకాచే ఆ పట్టణంలో నివసించే, ప్రతుకుబాట లేనివారు రోజులు 24 గంటలు ఏదో ఒకవిధంగా వెళ్ళ మార్చుతూ వుంటారు. కొద్దో గొప్పో డబ్బు సంపాదనలవుంది, వృత్తులు తెలిసికూడా పనులు లేక దారిద్ర్యపు చేదు నవి చూస్తున్నవారు వందల వేల సంఖ్యలో అక్కడ వసిస్తున్నారు. అదే పట్టణంలో వున్న సదరన్ ఆయిల్ కంపెనీ (ఎస్. ఓ. సి) ఒక్కటే నిరుద్యోగపు ఎడారిలో ఉద్యోగపు ఒయాసిస్ ఆ పట్టణానికి 300 మైళ్ళ దూరంలో అనేక కొండల అవల వున్న మరొక ప్రాంతంలో ఎస్. ఓ. సి వారు డ్రిల్లింగ్ కార్యక్రమాలు జరుపుతూ వుంటే ఒక నూనెబావి ప్రేలి అగ్నిప్రమాదం సంభవిస్తుంది. ప్రమాద నివారణకు కొన్నింటిని ప్రేల్చివేయవలసి వస్తుంది అయితే వాటిని ప్రేల్చడానికి సదార్థాలు అక్కడ లేవు. అందుచేత అక్కడకు - 300 మైళ్ళ దూరానికి - నైట్రోగ్లిసరిన్ అనే మహాశక్తి వంతమైన ప్రేలుడు పదార్థాన్ని రెండు లారీలలో పంపవలసివస్తుంది. అందుకు ఎస్. ఓ. సి. వారు ఏకతం వేస్తారు. నైట్రోగ్లిసరిన్ ఒక్క కొట్టు కింద పెట్టి కొన్ని వజ్రాంగుల వరకూ అంటా ఎల్లకాలమూ మారిపోతుంది, అటువంటి పదార్థంతల మూడు నాలుగు వందల టిన్నులను రెండు లారీలలో, పర్వత ప్రాంతం గుండా, 300 మైళ్ళు తీసుకుపోవడం ఎంతటి భయంకర్యమో ఊహించవచ్చు. రెండు లారీలకు నడుగున త్రైవిధ్య కావలసినవారు ఒక్కొక్క త్రైవిధుకు 2 000 డాలర్ల భరణం ఆశ పెట్టారు. ప్రాణాలపై ఆశలు వుండబోని ఈ నాలుగు కర్మయోగులకు వందల సంఖ్యలో అభ్యర్థులు వచ్చారు తుదకు మారియో అనే కార్మికుడు, జో అనే ప్రెంచి దేశస్థుడు లయోజీ అనే ఇటాలియన్, విందా అనే మరొక వ్యక్తి భయంకర కార్యనిర్వహణకు నియోగించబడుతారు. మొదటి ఇద్దరూ మొదటి లారీలో, తర్వాతి ఇద్దరూ రెండవ లారీలో ఒక అరగంట యెడలో బయలుదేరుతారు. 50, 60 మైళ్ళ వేగంతో పోగల లారీలు మూడు నాలుగు మెళ్ళవేగంతో కొండలు దాటి లోయలు దాటి 300 మైళ్ల పోవలసివుంది అనుగుణమూ పడ్డాటు పోలు ప్రమాదాలందుకొనుచు వుంటే సలుగురు త్రైవిధ్య మిత్రులవల్ల ఈ ప్రమాదాలు అధిగమించబడుతూ వారికిప్పుడు పర్వతపు పొరలు కూడా తీసి, పుడమి రాసిపోయిన పట్టణం కాలాన్ని ప్రకాశం. చోక్ క్లైమాక్స్ కన్నా

మీకు ఆసక్తి కలిగించే ఒక అంశం ఏమిటంటే ఈ చిత్రంలో ఒక్కటి కూడా ప్రేమ సన్నివేశం లేకపోవటం. ఈ చిత్రం ఆద్యంతమూ ఒక్క పురుషుడు, ఒక్క స్త్రీ మధ్య జరిగిన సంఘటనలు మాత్రమే కనిపిస్తవి. ఇటువంటి చిత్రాలు ఇంతకు పూర్వం ఎన్నో వచ్చినవి. ఈ చిత్రం ఆ కోవకు చెందినదే అయినా,

లేఖలు

తూర్పుగోదావరి జిల్లాలో తెలుగు పండితుల ఇక్కట్లు

అయ్యా!

ఆంధ్రరాష్ట్రం వచ్చిన తర్వాత ఆంధ్ర భాషా బోధకులకు ఏదేని కొంత సహాయం చేకూరగలదని కలలుగాంచితిమి. కాని దాదాపు పరితంగా ప్రారంభంలోనే 45/ రూ. స్కేలు మంది 40/ రూ. స్కేలులోనికి దించుటలతో బాగక వెనుకటి డబ్బు కూడా వసూలుచేసి దుచ్చుకొన్నారు. అందులకే తీరని వెతనందుచుండు నేడు ఊర్యు గోదావరి జిల్లా స్థానిక పరిపాలనాశాఖాధ్యక్షుల నడుపబడుతున్న ఉన్నత విద్యా సంస్థలలో పని చేయుచున్న తెలుగు పండితులలో "భాషాప్రవీణ" అను ఆంధ్ర విశ్వ విద్యాలయపు టైటిలు కలవారందరు కూడా అనర్హులని వారిని తొలగించునట్లు ఉల్కాపాతముగా ఒక ఉత్తరవు జారీ చేయబడినది. ఇదులో ఈ టైటిలుతో సమానమైన 'విద్వాన్" అను మద్రాసు విశ్వవిద్యాలయపు టైటిలుగలవారు తొలగింపబడలేదు. ఇది యు తయు జాడ ఆంధ్రరాష్ట్రంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం వారిచ్చిన టైటిలు ఎసికి రావునుట ఆంధ్ర విశ్వవిద్యాలయమునకే తీరని కళంకమనుట నిశ్చయం.

ఇందు మొదటిటైటిలుగలవారు హైస్కూళ్ళలో తెలుగు బోధించుటకు అనర్హులనుటలో కారణమేమో తెలుపబడలేదు. కాని, కొందరు ట్రెయినింగ్ పొందకపోవుటయే కీళాటవిభావించుచున్నారు. అట్లయిన "విద్వాన్" టైటిలు పొందినవారికి మాత్రమే ట్రెయినింగు అవసరముండదా? వారిని తొలగించిన అన్యాయమగునా?

ఇట్లు తొలగింపబడిన వారిలో ఏడెనిమిది సంవత్సరములనుండి పని చేస్తూ 3, 4 ఇంక్రిమెంట్లు పొందినవారుకూడా వున్నారు. ఇందలి న్యాయాన్యాయములు గమనింపవలసి పదిగా విద్యాశాఖాధికారులను కోరుతున్నాను.

ట్రెయినింగ్ పొందుటకు యస్. యల్. సి. స్థానుకాని వారికి ట్రెయినింగ్ సీటు నిచ్చుటకు వీలులేదని ప్రభుత్వమువారి నియమం, హైస్కూళ్ళలో తెలుగుభాష బోధించుటకు యస్. యస్. యల్. సి ఎట్లు పనకరించునో బోధపడుటలేదు. వారు అత్యధికంగల విద్యయందలి విజ్ఞానముకన్న ఇందున్న అధిక విజ్ఞానమేమో తెలియుటలేదు. కాన "స్కూల్ ఫైనల్, ఫియ మరియే ట్రెయినింగ్ పొందుటకు అర్హతనిచ్చి అనుజ్ఞను ప్రభుత్వ మిప్పించవలసినదిగా కోరుచున్నాము.

నేటి ప్రభుత్వం తెనుగు భాషను మొదటి భాషగా చేయుచున్నామని తీయని మాటలు చెప్పి, "ఏటుపై బహ్మృష్టమనుట్లు" వారి పట్ల కష్టములపాలు చేయుట ధర్మంకాదని తెలుపుకొనుచు, ఇప్పుడు తొలగింపబడిన పండితులవారి వారి యుద్యోగస్థానముల పొందగల్గి పరీక్షమును "కంటిన్యూ" చేయవలసి పదిగా ప్రభుత్వమును కోరుచున్నాము.

—వి. రామకృష్ణ దీక్షితులు (కోడుమిల్లి)

ఆరోగ్యమే సౌఖ్యమునకు కీలకము

నవరత్నములలో యిమిడియున్న వ్యాధి చికిత్సాగుణములు, తూర్పుల అమోఘ శక్తి మున్నగు విధానములను కలిపెట్టుటయే ఆయుర్వేద శాస్త్రమునందలి గొప్ప విశేషము.

కవిరాజ్ పండిత్ దుర్గాదత్ శర్మ వైద్య దాదస్పతి

ప్రపంచ ప్రసిద్ధి గాంచిన

నవరత్నకల్ప

వజ్రములు, కెంపులు మొదలైన నవరత్నముల చూర్ణము సమర్పించుచున్నారు.

కది విషసంబంధమైనది కాదు. ఏమాత్రం అపాయము చేయదు. అన్ని ఋతువులలోను అందరూ సేవించవచ్చును.

నరముల బలహీనత, జీర్ణసంబంధమైన అజీర్ణములు, పోదకాలు, క్షయ, ఫిస్టులు, మూలవ్యాధి, ఉబ్బసం, ఇంకను అనేక చిన్న పెద్ద జబ్బు లన్నిటికి ఇది రామబాణము.

మిగిలిన వివరములకు వ్రాయండి:

NAVRATNA KALPA PHARMACY, Jullundur City, (India), Grams: Navratna.

విజయ సింధూరము
స్త్రీల హిస్టీరియా వ్యాధులకు అమృతము
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ ఏలూరు

గ్యాస్ట్రినో హెర్బమ్

కడుపు నొప్పులు పరిశామ శూలలు, కడుపు ఉబ్బరము, అజీర్తివ్యాధులు కల వారికి సోడాపుట్టు వాడు వారికి కల్పు తిప్పు లాంటిది.

16 ఔ. బాటిలు రు 10/—
8 ఔ. బాటిల్ రు. 6/—

పోస్టేజీతోసహా అర్డరు రు 3/- పంపవలెను.

కె. ఎస్ మదారు మెడికల్ హోం కార్యాలయం తెలుపు

జిల్లా బోర్డు సలహా సంఘాలలో ప్రాతినిధ్యం

ఉపాధ్యాయులకు కల్పించాలని విజ్ఞప్తి

నెల్లూరు, మే 21—జిల్లాబోర్డు సలహా సంఘాలలో ఉపాధ్యాయ ప్రతినిధులకు స్థానమివ్వవలసిన ఆవశ్యకతను గూర్చి నెల్లూరు జిల్లా టీచర్స్ గిల్డ్ కార్యదర్శి, ఆంధ్ర టీచర్ ఫెడరేషన్ (నెల్లూరు బ్రాంచ్) ఉపాధ్యక్షుడు శ్రీ కె. యస్. నుందరరాజారావుగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"మన ఆంధ్ర ప్రభుత్వం ఏడు జిల్లాలలో జిల్లాబోర్డు సలహాసంఘ సభ్యుల పేర్లను ప్రకటించారు. జిల్లాబోర్డు పరిపాలనలో విద్యాశాఖ ముఖ్యమైన ఒక భాగం కావున అనుభవజ్ఞులు, విద్యావేత్తలు, ఉపాధ్యాయ వృత్తిలోని కష్టసుఖాలు స్వయంగా అనుభవించిన ఉపాధ్యాయ ప్రతినిధులనుకూడా ఈ సంఘాలలో స్థాన మివ్వడం అవసరం.

"ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనదని చెబుతూ, వారి జీవితాలలో పెద్దలకు దీనభావం అధికమవుచున్నదని ప్రకటిస్తున్నారు. ఇట్టి పరిస్థితుల్లో ఉపాధ్యాయ ప్రతినిధులకు అవకాశమిచ్చినచో జిల్లా బోర్డు విద్యాశాఖ పరిపాలనలో తమ అమూల్య సలహాలు యిచ్చి సహాయపడగలరు. కాబట్టి ఉపాధ్యాయుల స్థానాలు పెంచుటకు జిల్లా బోర్డు సలహాసంఘాలలో వారి ప్రతినిధులకు తగు ప్రాతినిధ్యమివ్వవలసినదిగా ప్రభుత్వం వారికి వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను."

నెల్లూరులో పౌరసమితి స్థాపన

మునిసిపల్ ఎన్నికల సందర్భంలో

నెల్లూరు, మే 21—త్వరలో జరుగబోవు మునిసిపల్ ఎన్నికలలో పాల్గొనే నిమిత్తం, గతవారంలో కొందరు పురప్రముఖులు శ్రీ కోట వెంకట రంగంగారి అధ్యక్షతన సమావేశమై 'పౌరసమితి' పేరిట ఒక సంస్థను ప్రారంభించారు.

ఈ సమావేశంలో ప్రస్తుతం మున్సిపల్ ఆపరిపాలనను గూర్చి క్రింది తీర్మానం చేయబడినది:

"పౌరులందరి క్షేమమును అభిలషించే ప్రజాస్వామ్య పరిపాలనను స్థాపించే ఉద్దేశ్యంతో నెల్లూరు పౌరసమితి పేరిట రానున్న మునిసిపల్ ఎన్నికలలో పాల్గొనుటకు తీర్మానించడమైనది. నెల్లూరు మునిసిపాలిటీలో సమాన న్యాయదర్శి, ప్రజాస్వామ్య పరిపాలన ఆశించు పౌరు లెల్లరు ఈ సంస్థను ఆశీర్వదించి సదరు ఆశయ సిద్ధికై సర్వవిధాల తోడ్పడవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

శ్రీ కోట వెంకటరంగంగారు కన్వీనరుగా 20 మంది సభ్యులతో ఒక కమిటీ నెలకొల్పబడింది.

మునిసిపల్ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితాలు యీనెల 14 వ తేదీన ప్రచురింపబడినప్పటికీ, అవి విశ్రమయానికి సిద్ధంగా లేవని, అందువల్ల ఎన్నికల్లో పాల్గొనదలచినవారికి, నోటర్లకు చాల యిబ్బందిగా ఉన్నదని సమితి ప్రతినిధి ఒకరు తెలియచేశారు. ఈ లోపమును గూర్చి ఆంధ్ర గనర్నరు, ముఖ్యమంత్రి, స్థానిక సంస్థల మంత్రికి తెలియచేస్తూ, ఈ పరిస్థితుల్లో ఎన్నికలు కొంతకాలం వాయిదా వేయాలని కోరుతూ ఏటీసన్లు పంపబడినవి.

నెల్లూరులో తొలకరి వానలు

నెల్లూరు, మే 21—దాదాపు 20 రోజులుగా తీవ్రమైన ఎండ వేడిమి అనుభవించిన తర్వాత, గత మూడు రోజులుగా నెల్లూరు పట్టణం తొలకరి చినుకులకు ఆనందం పొందారు.

మూడు రోజులుగా ప్రతి రోజు సాయంత్రము 4 గంటలకు అయిదు నిముషాలు చినుకులు పడడం జరుగుతున్నది. అందువల్ల వాతావరణం చల్లబడింది.

గత రెండు మూడు సంవత్సరాలలో యిప్పటి ఉష్ణోగ్రత 114 డిగ్రీలవరకూ పోయింది. కాని, ఈ సంవత్సరం 110 డిగ్రీలు దాటకముందే చినుకులు పడినవి. మొత్తం మీద ఈ సంవత్సరం అగ్ని ప్రమాదాలు కూడా తక్కువేనని చెప్పవలసివున్నది.

హరిదాసుకు సన్మానం

శ్రీ భమిడిపాటి కామేశ్వరరావుగారి అధ్యక్షతను

రాజమహేంద్రవరం, మే 21—మల్లేపల్లి శ్రీ సీతారామ బాలభక్త సమాజం ఆధ్వర్యాన 19 వ తేదీన మల్లేపల్లి గ్రామంలో శ్రీ చింతపెంట వీరభద్రరావు భాగవతార్‌గారికి సువర్ణ మంటాంకితం మకరకుండలాలు, సీతాఫలాలతో సన్మానం జరుపబడింది.

శ్రీ భమిడిపాటి కామేశ్వరరావుగారు సన్మానసభకు అధ్యక్షతవహించారు.

శ్రీయుతులు జయంతి వెంకటశాస్త్రి, ఆలుపోతయ్య, కండవల్లి బాబూమూర్తి, కొత్త వెంకయ్యశేషి, ఆరవిల్లి సీతారామాచార్యులు తోగాడి వీరరాజు బుగ్గా పాపయ్యశాస్త్రి, బావిరాజులగారు వీరభద్రరావుగారిని ప్రశంసిస్తూ మాట్లాడారు.

వీరభద్రరావుగారికి సన్మానపత్రం కూడా సమర్పించబడింది. సభా ప్రారంభములో శ్రీ ఆనపవాల కామరాజుగారు రజతపాత్రనూ, బుగ్గా పాపయ్యశాస్త్రిగారు భద్రగిరి వీరభద్రరావుగారికి సమర్పించారు.

వీరభద్రరావుగారిచే చారిత్రక కావ్యం జరుపబడినప్పిమ్మట అవసరాల కామరాజుగారి వందనాలతో కార్యక్రమం ముగిసింది.

"పంచాయతీలు ఆర్థిక స్వాధీనతకు స్వశక్తిపైనే ఆధారపడాలి"

మాచర్లలో పార్కుకు ప్రారంభోత్సవం జరుపుతూ మంత్రి డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావుగారి సూచన

మాచెర్ల, మే 20—"పంచాయతీలు ప్రతి స్వల్ప విషయానికి ప్రభుత్వం మీద ఆధారపడితే పంచాయతీ రాజ్యమే భగ్నం కాగలదు. పంచాయతీలు స్వశక్తిపై ఆధారపడి కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించి గలిగినప్పుడే, గ్రామ రాజ్యం సుస్థిరంగా వుంటుంది." అని స్థానిక స్వపరిపాలన శాఖామాత్యులు డాక్టర్ ఏ. బి. నాగేశ్వరరావుగారు నిన్న యిక్కడ జరిగిన బహిరంగ సభలో వక్కాణించారు.

జాతీయ విస్తరణ ప్రణాళిక కింద మాచెర్ల పంచాయతీవారు సుమారు ఎదివేల రూపాయల ఖర్చుతో, పట్టణం మధ్య నిర్మించిన "బాలచంద్ర విహార్" పార్కుకు ప్రారంభోత్సవం చేయడానికి మంత్రి శ్రీ నాగేశ్వరరావుగారు 18వ తేదీరాత్రి నందిగామలోనే మాచెర్లకు వచ్చారు. 19వ తేదీ ఉదయం పార్కుముందు అలంకరించబడిన సందిరిలో కార్యక్రమం ప్రారంభించబడింది.

మాచెర్ల పంచాయతీ అధ్యక్షులు శ్రీ కలవల ప్రసన్నాంజనేయులుగారు, పార్కు నిర్మాణం కృషిని తెలియజేశారు. మంత్రి శ్రీ నాగేశ్వరరావుగారు పార్కుకు ప్రారంభోత్సవం చేశారు.

పార్కులో జాతీయజెండాను శ్రీ మండవ బాపయ్యచౌదరి (యం. యల్. ఏ) గారు ఎగుంపేశారు. పార్కులోని రేడియోమోటారులో జిల్లాకలెక్టరు శ్రీ భగవాన్‌దాసుగారి చిత్రమును మాచెర్ల బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ వి. కృష్ణమూర్తిగారు ఆవిష్కరించి, పంచాయితీ రేడియోకు ప్రారంభోత్సవం చేశారు.

అనంతరం జరిగిన బహిరంగ సభకు శ్రీ మండవ బాపయ్యచౌదరి (యం. యల్. ఏ) గారు అధ్యక్షతవహించారు అర్థికలోపంవుండి కూడా ప్రజా సహకారంతో ఇంత సుందరమైన పార్కును నిర్మించినందులకు పంచాయతీ సభ్యులు, అధ్యక్షుడు ప్రశంసాపాత్రులనీ ముఖ్యంగా ఈ పార్కు నిర్మాణానికి దీక్షతో కృషి చేసిన అధ్యక్షులు శ్రీ కలవల ప్రసన్నాంజనేయులుగారికృషికి జోహార్లు అర్పిస్తూ సంఘాధ్యక్షుడు ప్రసంగించిన మీదట, మంత్రి శ్రీ నాగేశ్వరరావుగారు తమ ఉపన్యాసంలో ఇలా చెప్పారు:

"ప్రజా సహకారంతో చక్కని పార్కును నిర్మించినందుకు పంచాయతీవారిని అభినందిస్తున్నాను. ఈ పార్కుతో ప్రారంభించిన ప్రజా సౌకర్యాలను జయప్రదంగా నిర్వహించవలసినదిగా పంచాయతీవారికి కోరుతున్నాను. ముఖ్యంగా పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కలవల ప్రసన్నాంజనేయులుగారు పట్టుదలతో ప్రజా సౌకర్యములు వత్వరమే సమకూర్చుటకు తగు ప్రయత్నాలు చేయగలరని ఆశిస్తున్నాను.

"పట్టణం ఎంతగానో అభివృద్ధి చెందవలసిన ఈ తరుణంలో యీ పంచాయతీ ఆదాయముచాలా అసంతృప్తికరంగా వున్నది. ఇప్పటి పన్నులు చాలా తక్కువగా ఉన్నవి. ఆక్రమణలు విపరీతంగా పెరిగిపోయినవని తెలుస్తున్నది. ప్రతి స్వల్ప విషయానికి ప్రభుత్వ సహాయమునర్థించి నిరాశ చెందుట పంచాయతీలకు తగదు. పంచాయతీలు అన్ని పనులకు, అన్ని సౌకర్యాలకు ప్రభుత్వం సహాయం లభించడం అసాధ్యం. కనుక పంచాయతీలు తమ ఆదాయాన్ని తగినంతగా వృద్ధిచేసుకొని, ప్రజాభ్యుదయ కార్యక్రమములను వెంటనే అమలు జరుపుకోడానికి ప్రయత్నించాలి. మురికి పేటలు శుభ్రపరచడంలో, ఆక్రమణలు తొలగించుటలో, పంచాయతీ-నోర్లకు పంచాయతీ సభ్యులూ, గ్రామస్థులూ తోడ్పడాలి. అప్పుడే పంచాయతీలు తమ విధులను సక్రమంగా నెరవేర్చగలవు ప్రజా సేవయే పరమావధిగా పంచాయతీలు పురోగమించినవారు ప్రజలూ, ప్రభుత్వమూ సహకరించగలరు కనుక, పంచాయతీలు ఆదాయాన్ని పెంపొందింపజేసుకొని, ప్రజాసౌకర్యాలు కలుగజేయవలసిందిగా కోరుతున్నాను."

మంత్రి ఉపన్యాసానంతరం శ్రీ మండపాటి నాగిరెడ్డి (యం. యల్. ఏ) గారు ప్రసంగించారు. సభాధ్యక్షులు ఇతర వక్తలు, పంచాయతీవారి కృషిని ప్రశంసించినారు. అనంతరం మంత్రి యిచ్చిన ప్రోత్సాహకరమైన తన శ్రీ చన్నకేశవస్వామి దేవాలయమును దర్శించారు దేవాలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ గుండయ్యగారు. ఆలయ సాంప్రదాయములలో ఎదురువచ్చిన మంత్రిని పుష్పమాలాలంకృతుని గావించి సత్కరించి వెళ్లారు.

శ్రీ చన్నకేశవుని దర్శించ పూజాదికములను గావించి మంత్రిగారు పట్టణంలోని వివిధ బజార్లను, కాఫీ, భోజన హోటళ్లను తనిఖీ చేశారు. పట్టణ పారిశుద్ధ్యం చాలా ఆసంతృప్తికరంగా వున్నదని, పంచాయతీవారు తగు శ్రద్ధవహించి వెంటనే చర్య గైకొనవలెనని హెచ్చరించారు.

గ్రామంలో ఆక్రమణలు విస్తృతంగా ఉన్నవని, వెంటనే తగు చర్య గైకొనవలసిన ఆవశ్యకతను గురించి వక్కాణించారు.

అనంతరం రామకృష్ణా సినిమాలో కంపెనీ తరుపున, మేనేజరు శ్రీ విష్ణువర్ధనరావుగారి అల్పాహారం స్వీకరించిన పిమ్మట, మంత్రి సమవారంగా పంచాయతీ అధ్యక్షులు శ్రీ కలవల ప్రసన్నాంజనేయులుగారు ఏర్పాటు చేసిన ఆతిథ్యమును స్వీకరించి, అనంతరం రెంటచింతల వెళ్ళారు.

రేపల్లెలో

స్థానిక స్వపరిపాలన శాఖా మంత్రి డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావుగారు రేపల్లె జూనియర్ కాలేజీలో 17, 18 తేదీలలో విద్యార్థులతో సమావేశమై వారి సమస్యలను విని, మంత్రి గారు ఆంధ్ర ప్రజాపరిషత్ సంయుక్త కార్యదర్శి శ్రీ సుమారి కాళీకరావు శ్రీ బలిశెట్టి వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రి (శాస్త్రివాక్కీల్) కార్యవర్గసభ్యులు) శ్రీ తంగిరాల సివ్వయ్య శాస్త్రి (తాలూకా కాంగ్రెస్ కార్యదర్శి) శ్రీ నాగిళ్ళ వెంకటరామయ్య (తాలూకా పంచాయతీల సంఘ కార్యదర్శి) శ్రీ దేవినేని వెంచయ్య (తాలూకా రైతు ప్రముఖులు), శ్రీ మాదల వెంకటరామయ్య (రేచర్ల మేజిస్ట్రేటు) డి. వి. ఓ. శ్రీ పి. కృష్ణారావు, డి. వై యస్. పి. శ్రీ పి. కామేశ్వరరావుగార్లు సదరంలో పాల్గొన్నారు.

జిల్లేళ్లపల్లికి 17వ తేదీన వచ్చి సందర్శం ప్రారంభించారు. పంచాయతీ బోర్డువారిచే నిర్మింపబడిన పంచాయతీ బోర్డుకు ప్రారంభోత్సవం చేయవలసిందిగా కోరుతూ పంచాయతీ బోర్డు అధ్యక్షులు శ్రీ వెల్లంకొండ చిన వెంకటసుబ్బయ్యగారు మంత్రిని పుష్పమాలాలంకృతుని గావించి స్వాగతపత్రం సమర్పించారు

మంత్రి నూతన భవనానికి ప్రారంభోత్సవం గావించి, శ్రీ బోడేపూడి వెంకట్రామయ్యగారి జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని శ్రీమతి అన్నపూర్ణమ్మగారు జపాకుసుమం రేడియోను స్విచ్ ఆన్ చేసి, పంచాయతీ బోర్డువారు ఇచ్చిన స్వాగతమునకు, చూపిన ఆదరణకు కృతజ్ఞతను తెలియపరచి వెనుకబడిన జాతులకు చెందిన రజక సోదరుని పంచాయతీ అధ్యక్షులుగా ఎన్నుకొనినందులకు అందరిని ప్రశంసించారు. ఈ సభకు శ్రీ బలిశేటి వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రిగారు అధ్యక్షత వహించారు. జండా ప్రతిష్ఠ శ్రీ బోడేపూడి హనుమాన్చలపతిరావుగారు గావించారు.

ధూళిపూడిలో

ధూళిపూడిలో మంత్రి ఒక రోడ్డుకు శంకుస్థాపనకు ప్రారంభోత్సవం చేశారు. మంత్రి అనంతరం జరిగిన సభకు జనాబ్ మహమ్మద్ ఇస్మాయిల్ అధ్యక్షత వహించినారు. వార్డు పంచాయతీ సెక్రటరీ పంచాయతీల అధ్యక్షులు మహమ్మద్ ఇస్మాయిల్, శ్రీ పీటా వెంకటస్వామి గార్లు స్వాగతపత్రాలు చదివి సమర్పించారు, శ్రీ తటవర్తి బాపయ్య ఉన్నత పాఠశాల విద్యా సంఘం వారి స్వాగతపత్రం శ్రీ తటవర్తి సత్యనారాయణగారు చదివి సమర్పించినారు. మంత్రిగారు జవాబుచెప్పిన మీదట శ్రీ మొదలి సుబ్రహ్మణ్యంశర్మగారు అభివందనాలు తెలియపరచినారు.

కూచినపూడిలో

కూచినపూడిలో స్థానిక పంచాయతీ బోర్డువారు ఈ పంచాయతీకి సంబంధించిన పరిసర గ్రామాలమార్గ సౌకర్యంకొరకు వేయించిన రోడ్డుకు ఒక వంతెనకు మంత్రి ప్రారంభోత్సవం గావించారు ఇక్కడ సభకు శ్రీ కాండూరి సీతారామయ్యగారు అధ్యక్షత వహించారు. బోర్డు అధ్యక్షులు శ్రీ కేసన రామయ్యగారు మంత్రిగారిని సభాధ్యక్షులను పుష్పమాలాలంకృతులను గావించిన మీదట శ్రీ సీతారామయ్యగారు వివిధరంగాలలో మంత్రి చేసిన ప్రజాసేవను ప్రశంసిస్తూ పరిచయం చేశారు.

పంచాయతీ బోర్డువారు ఇచ్చిన స్వాగతమునకు జవాబుచెప్పి బహిరంగ సభలో స్వల్పకాలంలో ఈ రోడ్లు, వంతెనను నిర్మించి ప్రభుత్వ సహాయమును పొందిన పంచాయతీ అధ్యక్షులు శ్రీ కేసన రామయ్యగారి ప్రజా సేవను మంత్రిగారు ప్రశంసించారు. మంత్రి గారి వార్థం శ్రీ పులిగడ్డ రామచంద్రరావు వందనములుగారు వారి స్వంత భవనంలో అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ గ్రామ వాస్తవ్యులైన తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పనకా జోటయ్యగారును ఇచ్చట మంత్రికి పరిచయం చేశారు.

నిజాంపట్నంలో

నిజాంపట్నంలో గ్రామస్థులు మంత్రిని బ్యాండు మేళాలతో ఎదుర్కొని గొప్ప పూలదండలతో సభాస్థలికి తీసుకువెళ్లారు. ఇచ్చట జరిగిన గొప్ప పౌర సభకు స్థానిక పంచాయతీ అధ్యక్షులు శ్రీ కొల్లివర రజతగిరియాదరావుగారు అధ్యక్షత వహించారు. పంచాయతీ సంఘం, పౌరసంఘం, వాణిజ్యసేతనం తరపున సన్మానపత్రాలు శ్రీ కొల్లివర రజతగిరి పఠించారు. శ్రీ చావలి కృష్ణానిధి, శ్రీ శిష్టా సీతారామస్వామిగార్లు చదివి సమర్పించారు మీద సన్మానపత్రాలలో కోరిన కోర్కెలకు సర్వం ప్రభుత్వం మీద ఆధారపడితే బాగుండదని, పంచాయతీలోను, గ్రామస్థులు అందరు కలిసి చేసిన వాగ్దానములు నెరవేర్చి ఇంకా ధనరూపంగాను, శారీరక శ్రమవల్లను మీరు చేయవలసినంత కృషిచేసి మిగతా భాగంకు ప్రభుత్వంను పత్తిపెట్టి మీ పనులు పూర్తిచేయించుకొనవలెనని చెప్పారు.

మిరిపీ స్కూలుకు మా అన్నగారు వాగ్దానం చేసిన అయిదు వేల రూపాయలు స్కూలుకు మా అన్నగారి పేరు పెట్టినా పెట్టకపోయినా సదరు అయిదు వేలరూపాయలు స్కూలు కట్టడాలకు ఇప్పుటికు నేను పూనీపడుతున్నానని శ్రీ కొల్లివర శ్రీరామమూర్తిగారు వాగ్దానం చేశారు. రాత్రికి రేపల్లె ఎగ్జిబిషన్ శ్రీ ఇలిశేపల్లి వెంకట సుబ్రహ్మణ్యంగారు వారి వసతి భవనంలో చేసిన విందులో పాల్గొన్నారు. ఈ విందు కు సభ్యులలోని విద్యాధికులు, వివిధ రాజకీయ ప్రముఖులు వచ్చారు. మంత్రిపాలెం వెళ్ళి పంచాయతీ వారి సన్మానపత్రమును తీసుకుని వారికి సమాధానాలు చెప్పారు.

పోటు మెరకలో

18 వ తేదీ మంత్రి పరివారంతో పోటు మెరకు అప్పుడు జరిగిన సభకు అధ్యక్షత వహించిన శ్రీ కాండూరి సీతారామయ్యగారిని, మంత్రి గారు శ్రీ గరిగిపాటి వెంకటరామయ్యగారు పుష్పమాలాలంకృతులను గావించారు. స్థానిక పంచాయతీ బోర్డు వారు, గ్రామ ప్రజాపార్టీవారు మంత్రి స్వాగత పత్రములు సమర్పించిన మీదట మంత్రి తన ప్రాంతానికి ఇది పరకు రాలేదని, తన ప్రాంతం చాలా వెనుకబడివున్నదని, ఇప్పటినుంచి రేపల్లెకు వెళ్ళే రోడ్డు చాలా అధ్వాన్నంగా వున్నమాట నిజమే గాని మీరు కొంత శ్రమచేసి కొంత ధనాన్ని కూడా ఇచ్చి ప్రభుత్వ సహకారం పొంద గలిగినంతవరకు పొంది పార్టీ కక్షలు పెటుకొనకుండా గ్రామాలు సౌభాగ్యవంతంగా చేసుకొనవలెనని కోరారు. మంత్రి గౌరవార్థం శ్రీ గరిగపాటి చినరేణుకాగారు వారి స్వంత భవనంలో అల్పాహార విందు చేశారు.

కైతేపల్లిలో

ఇచ్చట జరిగిన సభకు శ్రీ కాండూరి సీతారామయ్యగారు అధ్యక్షత వహించారు. మంత్రిగారిని పుష్పమాలా లంకృతులను గావించి స్థానిక పంచాయతీ బోర్డు అధ్యక్షులు శ్రీ కామరాజుగడ్డ నుబ్బారావు వందనములుగారు మంత్రిగారికి స్వాగత పత్రం చదివి సమర్పించారు. శ్రీ పాలంకి నాగేశ్వరరావుగారు ఈ ప్రాంతంలోని ప్రజల ఇబ్బందులను వివరిస్తూ పుపన్యసించినమీదట మంత్రి ఉచిత రీతిని సమాధాన మిచ్చారు. బొబ్బర్లంక గ్రామంలో రెండుచోట్ల మంత్రిగారిని ఆపి సన్మానించారు.

శింగుపాలెంలో

ఇచ్చట గ్రంథాలయ భవనంలో జరిగిన సభకు శ్రీ కాండూరి సీతారామయ్యగారు అధ్యక్షత వహించారు. మంత్రిగారిని పుష్పమాలాలంకృతులను గావించి పంచాయతీ బోర్డు, కిసాన్ సమితి, హరిజన సేవా సంఘం తరపున స్వాగతపత్రములు శ్రీ కొల్లి వెంకటరత్నంగారు చదివి సమర్పించారు. మంత్రిగారు ఉచితరీతిని సమాధానాలు చెప్పారు. మంత్రి గౌరవార్థం పంచాయతీ బోర్డు తరపున శ్రీ యార్లగడ్డ రామయ్యగారు అల్పాహార విందు చేశారు.

మోర్తోటలో

ఇచ్చట జరిగిన సభకు శ్రీ కాండూరి సీతారామయ్యగారు అధ్యక్షత వహించారు. మంత్రిగారిని పుష్పమాలాలంకృతులను గావించి స్థానిక పంచాయతీ బోర్డు అధ్యక్షులు శ్రీ పమిడిముక్కల లక్ష్మణరావుగారు ఇచ్చటికి స్కూలు నిర్మాణమునకు జరిగిన కృషిని వివరించి ముందు గ్రామస్థులు చెయ్యనున్నపనులను వెల్లడించి, జిల్లాబోర్డుకు చేసిన వాగ్దానములు చాలావరకు నెరవేర్చినామని, మిగిలిపున్న కొద్ది పనులను కూడా బహు స్వల్పకాలంలోనే నెరవేర్చగలమని ఒకప్పుడు కార్యనిర్వాహణలో కొద్ది అలస్యమైన జిల్లా బోర్డువారు కొంచెం అవకాశాలు ఇచ్చునట్లుగా చేయుటకు వినతి చేశారు మంత్రి వాటికి సమాధానాలు చెప్పి అక్కడనుండి వారి పరివారంతో బయలుదేరి రాత్రి 1 గంటకు మాచెర్ల చేరారు.

డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావుగారు రేపల్లె తాలూకా రెండురోజుల పర్యటనలోను జరిగిన సభలలో ఇలా ఉపన్యసించారు:

"ఇప్పుడు రోజులు మారినవి ఇది గుర్తించాలి. పంచాయతీలు చెయ్యవలసినంత పనిని చెయ్యబంలేదు. ఇందుకు కారణం కుల, మత ముతా కక్షలతో ఎన్నుకొనబడటమే కారణం. ఇక తమ భావాలు మార్చుకోవాలి. నేనూ దమ్మే ప్రధానమని గుర్తించాలి. పనిపే వాంఛనాని, ధనవాంఛగాని అధికంగా పాడదు.

"ఎన్నికలలో సభ్యులు చేప్పేవి అన్నీ అబద్ధాలు. అందువల్లనే వారు ఎన్నికైనాక ఆ చెప్పినవి చెయ్యలేకపోతున్నారు. అందువల్ల అలా చెప్పేవారిని మీరు ఎన్నుకోనవద్దు. చెప్పినవి చేసేవారిని, నేనాదర్శమే ప్రధానంగా గలవారిని, నిజాయితీగలవారిని మాత్రమే పంచాయతీలో ఎన్నుకొని, కుల, మత, ముతాకక్షలు మెటుకొనక, గ్రామ సౌభాగ్యం గ్రామస్థులందరికీ సంతృప్తిగా కలిగేటట్లు గ్రామ సౌభాగ్యం కొరకు గ్రామస్థులంతా విడిగా కృషి చెయ్యాలని విజ్ఞప్తి చేస్తున్నాను

"గాంధీజీ చెప్పిన రామరాజ్యం అన్నదు ఏర్పడుతుంది. అందుకు అందరం కృషి చెయ్యాలి. ఇప్పుడు జరుగుతున్న పంచాయతీ ఎన్నికలలో సుమారు 75 మంది కాంగ్రెసువారే ఎన్నికైనట్లుగా ప్రభుత్వానికి వార్తలు వస్తున్నవి. ఇది శుభసూచన. తాలూకాలోని మారుమూల గ్రామాల సౌకర్యాలను చూచుటకు ఎన్నడూ పెద్ద అధికారులు రారుఅని పిస్తాను ఈ విషయంలో నేను తగిన చర్య తీసుకుంటాను ఇప్పుడు ప్రభుత్వం అనేక విధాల అనేక స్కీములు ద్వితీయ పంచవర్ష ప్రణాళికతో అమలు జరుపుతున్నది.

"ఇందులో గ్రామాల బాగుచేసుకొనుటకు అనేక మార్గాలు వున్నవి వాటిని అన్నింటిని మీ పంచాయతీ అధ్యక్షులు, సభ్యులు తెలుసుకొని అందుకు తగిన కృషిని నిరంతరం చేసుకొని, గ్రామస్థులు సహకరించి, అన్నివిధాల ప్రభుత్వ సహాయమును పొంది, గాంధిగారు కోరిన గ్రామరాజ్యాలను రామరాజ్యాన్ని ఏర్పాటు చేసుకొనవలెనని. ఈ విషయాలలో మీరు చేయు కృషికి నా శక్తినంతనని సహాయమును నేను చేస్తానని విజ్ఞప్తి చేస్తున్నాను."

మద్రాసు సంగీత కళాశాల

దశమ వార్షికోత్సవం

మద్రాసు, మే 22—మద్రాసు సంగీత కళాశాల 10 వ వార్షికోత్సవం నిన్న కళాశాల స్వంత ఆవరణలో డాక్టర్ వి. రాఘవన్‌గారి అధ్యక్షత క్రింద వైభవోపేతంగా జరుపబడింది. కళాశాల బృంద గానంతో సభ ఆరంభింపబడినది. కళాశాల ప్రిన్సిపాలు శ్రీమతి ద్వారకా పార్థసారథిగారు వార్షిక నివేదికను సమర్పించారు. నివేదికలో కళాశాల శాఖను హైదరాబాద్‌లో ఆరంభించినామని, వర్తమాన ప్రదర్శకుడు అధ్యక్షులు మిస్టర్ డబ్ల్యు. ఎ. సీనియర్ కళాశాలకు వచ్చి విద్యార్థినుల గానమును విని చాల ప్రశంసించినారని పేర్కొన్నారు.

వీణాబృందం, ఫిడేలు బృందం కొన్ని కృతులు వాయించారు. శ్రీ త్యాగరాజస్వామివారి "దుడుకుగల" అను ద్వితీయ వందనాన్ని గాత్రబృందంవారు అతి చతురతతో పాడి, సభాసదులను ఆనందింపజేశారు. పిమ్మట జూనియర్ బృందంవారు ఒక కృతిని, ఒక తిరువుగాళ్ళను, ఒక అభంగమును ముద్దుగా పాడి ప్రేక్షకులను అప్పరచుకొంటారు. ఈ సత్వరమే వెలుగులోకి వచ్చిన ఉత్తుకూరు వేంక